సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా

గ్యాస్ ఏజెన్సీల దందా..!

-ఒక్కో సిలిండర్ పై అదనంగా రూ.50 వసూలు

ప్రజాశక్తి -కోడుమూరు రూరల్

కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ అందించే ఉద్దేశంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కార్యక్రమం సరఫరా రూపంలో దళారులకు కాసులు కురిపిస్తోంది. అధికంగా పెరుగుతున్న సబ్సిడీ వంటగ్యాస్ ధరలకు తోడుగా సిలిండర్ డెలివరీ బాయ్స్ సిబ్బంది అదనపు వసూళ్లకు పాల్పడుతుండడంతో వినియోగదారులు ఇబ్బంది పడుతున్నారు. గ్యాస్ చమురు సంస్థలు ఏజెన్సీల వారిగా రవాణా చార్జీలు కలుపుకొని మొత్తం రూ.920తో సిలిండర్ సరఫరా చేయాలని నిబంధన ఉంది. రవాణా చార్జీలు అంటూ గ్యాస్ ఏజెన్సీలు అధిక వసూళ్లకు పాల్పడుతున్నారు. వినియోగదారుడి ఇల్లు గ్యాస్ ఏజెన్సీ పరిధిలో 15 కిలోమీటర్ల లోపు ఉంటే ఎలాంటి సిలిండర్ రవాణా రుసుం తీసుకోకూడదు. కేవలం సిలిండర్ ధర మాత్రమే తీసుకోవాలి. 15 కిలోమీటర్ల కంటే అదనంగా దూరం తీసుకెళ్తే 30 వసూలు చేయవచ్చు.

గ్యాస్ ఏజెన్సీల అత్యాశ: గ్యాస్ ఏజెన్సీలు రవాణా చార్జీలు అంటూ కొత్తరకం దోపిడీకి పాల్పడుతున్నారని ప్రజలు వాపోతున్నారు. రోజుకో కొత్త ధర అంటూ కేంద్రం గ్యాస్ సిలిండర్‌పై పెంచుకుంటూ పోతూ సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నాయి. గ్యాస్ ఏజెన్సీలు మేమేం తక్కువ ఏమి కాదు అన్నట్లు అధిక చార్జీలు వసూలు చేస్తున్నాయి. ఫోన్ నుంచి బుక్ చేస్తే ఇంటికి వచ్చేసరికి రూ.30 నుంచి రూ.50 వరకు అదనంగా వసూలు చేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. అడిగినంత ఇవ్వకపోతే సిలిండర్ వేయక పోవడమో లేదంటే మరోసారి తమ వద్ద తీసుకోవద్దు గోదాంకు వెళ్లి తెచ్చుకోడంటూ దాబాయించడమో చేస్తున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. హోటల్లు, రెస్టారెంట్లు తదితర చోట కమర్షియల్ సిలిండర్లు వాడాల్సి ఉన్న గృహ సిలిండర్లు వినియోగిస్తున్నారు. ఇదంతా బహిరంగ రహస్యమే అయినా అడ్డు కట్ట వేయడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం వినియోగదారుల సౌకర్యార్థం 1967 టోల్ ఫ్రీ నెంబర్‌ను ఏర్పాటు చేసింది. అక్రమాలు జరిగితే ఫిర్యాదు చెయ్యొచ్చు.

తూకం తప్పనిసరి: సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సిలిండర్లు సరఫరా చేసే సమయంలో తప్పనిసరిగా బరువు తూచే యంత్రాన్ని తీసుకొని వెళ్లాలి. ఇలా క్షేత్రస్థాయిలో ఎక్కడ కూడా కనిపించడం లేదు. గ్యాస్‌వినియోగదారుడు కంపెనీకి నిర్దేశించిన ధర రూ.920 చెల్లించాలనుకుంటే అందులో గ్యాస్ ఏజెన్సీకి రు.76 కమిషన్ రూపంలో అందుతుంది. ఈ కమిషన్ పొందిన ఏజెన్సీ వారు ఉచితంగా సిలిండర్ అందజేయాల్సి ఉంటుంది.

ధరల పెంపుతో సామాన్యుల కుదేలు: దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో ధరల బాదుడు ప్రజలకు మోయలేని భారంగా మారింది. బిజెపి పాలనలో జిఎస్‌టి, చమురు ధరల పెంపు, ఎల్‌పిజి గ్యాస్ మంట ఇలా మాటిమాటికి ధరల పెరుగుదలతో సామాన్యులు బతకలేకపోతున్నారు. అదనంగా రూ.50 ఎందుకు ఇవ్వాలని డెలివరీ బాయ్‌ని ప్రశ్నిస్తే ఇంటికి తీసుకొస్తున్నాం కాబట్టి రూ.50 ఇస్తే తప్పా చెప్పండి అంటూ ఆ సహనం వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా డెలివరీ బాయ్స్ సిలిండర్‌ను ఇంటిలోకి తీసుకొని వెళ్లి కనెక్షన్ ఇవ్వాలి అలా కాకుండా బయటే ఉంచి వెళ్తున్నారు. ఇంట్లో బాలింతలు, గర్భవతులు, చిన్నపిల్లలు ఉన్నప్పుడు కూడా కనీస కనికరం లేకుండా అలానే బయట ఉంచి వెళ్తున్నారు.

దోపిడీకి అడ్డు ఏది : వినియోగదారుల పరిరక్షణ కోసం తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని చెబుతున్న పరిరక్షణ కమిటీలు అధికారులు కేవలం మాటలకు మాత్రమే పరిమితం అవుతున్నారే తప్ప ప్రజల నుంచి అధిక డబ్బులు వసూలు చేస్తూ ప్రజలను ఆర్థికంగా దోపిడీ నుంచి అడ్డుకట్ట వేయలేకపోతున్నారని వాదనలు ప్రజల నుండి వినిపిస్తున్నాయి.

కమర్షియల్ సిలిండర్ ధర 19 కేజీలకు రూ.1850 కాగా సబ్సిడీ సిలిండర్ 15 కేజీల కు రూ.920కి లభిస్తోంది. ఒక కమర్షియల్ సిలిండర్ బదులు రెండు సబ్సిడీ సిలిండర్లు వస్తుండటంతో హోటల్ యజమానులు సబ్సిడీ సిలిండర్ వైపు మొగ్గు చూపుతున్నారు. ఇదే అదునుగా భావించి గ్యాస్ ఏజెన్సీలు ఒక్కో సిలిండర్ పై రూ.300 నుంచి రూ.400 మేర అధికంగా వసూలు చేసి కమర్షియల్స్ సిలిండర్లు వాడాల్సిన చోట సబ్సిడీ సిలిండర్లు ఇస్తున్నారు. దీంతో రోజు వారి గ్యాస్ ఏజెన్సీలు లక్షల రూపాయల అక్రమ సంపాదనకు పాల్పడుతున్నారు.

ఏజెన్సీలో మాయాజాలం: గోదాంనుంచి వినియోగదారుడు ఇంటి వరకు సిలిండర్లను చేర్చి ఖాళీ సిలిండరును గోదాంకు చేర్చేందుకు ప్రతి ఏజెన్సీకి సదురు కంపెనీలు రవాణా చార్జీలు చెల్లిస్తాయి. ఆ మొత్తాన్ని సిబ్బందికి ఇచ్చి ఎంఆర్‌పికె సిలిండర్లను సరఫరా చేయాల్సిన బాధ్యత ఆయా ఏజెన్సీలదే. కంపెనీలు ఇచ్చిన రవాణా చార్జీలను ఏజెన్సీలు వాడేసుకుంటున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. ఒక్కో ఏజెన్సీకి ప్రతినెల రూ.2 లక్షల పైగా ఆదాయం వారి కనెక్షన్లకు అనుగుణంగా అర్జిస్తున్నారు. ఆ మేరకు డెలివరీ బాయ్స్‌కు వేతనాలు కమిషన్లు ఇవ్వకుండా ఎగవేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

రూ.250 ఇస్తే సరి : మీకు సిలిండర్ కావాలా అయితే మీరే బుక్ చేయాల్సిన పనిలేదు. అదనంగా రూ.250 చెల్లిస్తే డెలివరీ బాయ్స్ మీకు సిలిండర్ డెలివరీ చేస్తారు. ఇలా నిబంధనలకు విరుద్ధంగా బ్లాక్‌లో సిలిండర్లను అమ్ముతూ డెలివరీ బాయ్స్ సొమ్ము చేసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు గృహ అవసర సిలిండర్ల దుర్వినియోగం తగ్గించడానికి కొత్త ఆలోచనలతో ముందుకు వస్తోంది. గ్యాస్ ఏజెన్సీలు వీటిని పట్టించుకోవడం.

ముక్కు పిండి వసూలు చేస్తున్నారు

-నక్క గోపాల్, కల్లపరి

ఏజెన్సీల నిర్వాహకులు డెలివరీ పేరుతో ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. ఒక్కో సిలిండర్‌కు రూ.50 ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.

అధిక వసూళ్లను ఆపాలి

-గఫూర్, సిపిఎం కోడుమూరు

సామాన్య ప్రజలను సైతం వదలడం లేదు. డెలివరీ చార్జీలను వసూలు చేస్తూ నడ్డి విరుస్తున్నారు. గ్యాస్ ఏజెన్సీల ఆగడాలు ఆపకపోతే సామాన్యులపై మరింత భారం పడే అవకాశం ఉంది.

15 నుంచి నీటి విడుదలకు నిర్ణయం

- కెసికెనాల్ కింద 3763 ఎకరాలకు సాగునీరు
- గుండ్రేవుల, వేదవతి ప్రాజెక్టులపై ప్రతిపాదనలు
- నీటి పారుదల సలహా మండలి సమావేశంలో కలెక్టర్ పి.రంజిత్ బాషా

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఖరీఫ్ కు సంబంధించి కెసి.కెనాల్ నుండి కర్నూలు జిల్లా ఆయకట్టు 3763 ఎకరాలకు ఈనెల 15 నుండి నీటిని అందించేందుకు నీటిపారుదల సలహా మండలి నిర్ణయించినట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన నీటిపారుదల సలహా మండలి సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, కలెక్టర్ పి.రంజిత్ బాషా, ఎమ్మెల్సీ బిటి నాయుడు, ఎమ్మెల్యేలు గౌరు చరిత, పార్థసారథి, బొగ్గుల దస్తగిరి తదితరులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ఎల్‌సి కి సంబంధించి ఈనెల 10 నఇన్‌డెంట్ పెడితే, 18 నుండి నీటిని విడుదల చేసేలా నీటి పారుదల సలహా మండలి ద్వారా నిర్ణయం తీసుకున్నామన్నారు. గుండ్రేవుల, వేదవతి ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని తీర్మానించారన్నారు. హంద్రీ నీవా నుండి కల్లూరు మండలం నాయకల్లు, కోడుమూరు మండలం లద్దగిరి గ్రామాల వద్ద రెండు స్లూయిస్‌లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించామన్నారు. హంద్రీ నీవా కాలువ సామర్థ్యం 3850 క్యూసెక్కులకు పెంచుతూ చేపడుతున్న విస్తరణ పనులను త్వరలో పూర్తిచేసి, ఈనెల 15 నుంచి నీటిని విడుదల చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ తెలిపారు. ఉమ్మడి జిల్లాలో 68 చెరువులు నింపే పథకంలో భాగంగా హంద్రీ నీవా నీటితో జిల్లాలో ఉన్న 33 ట్యాంకులను పూర్తిగా నింపాలన్నారు. గతేడాది జిల్లాలో అన్ని చెరువులను నింపడం వల్ల జిల్లాలో నీటి సమస్య అంతగా రాలేదన్నారు. ఈసారి చెరువులు నింపేందుకు చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. మార్చి 31 వరకు చెరువులను నింపుతూనే ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామీణ నీటి సరఫరా శాఖ, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. చెరువుల్లో పూడికతీత అవసరమైతే ఉపాధి హామీ కింద వెంటనే చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఇరిగేషన్ అధికారులు తహసీల్దార్లు టీములుగా ఏర్పడి, ఆయా ప్రాంతాల్లో చెరువులను వీఆర్వోల ద్వారా విజిట్ చేయించి, ఎక్కడైనా దెబ్బతిని ఉంటే వెంటనే మరమ్మతులు చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. కర్నూలు నగరానికి తాగు నీటి సమస్య లేకుండా హెచ్ఎన్ఎస్ఎస్‌కి ఎప్పుడైతే నీటిని విడుదల చేస్తారో, ఆ వెంటనే గాజుల దిన్నె ప్రాజెక్టుకు నీటిని విడుదల చేయాలని కలెక్టర్ హెచ్ఎన్ఎస్ ఎస్ అధికారిని ఆదేశించారు. బసాపురం ట్యాంక్ మరమ్మత్తుల గురించి ఆదోని ఎమ్మెల్యే లేవనెత్తిన అంశంపై మాట్లాడుతూ, బసాపురం ట్యాంకుకు సంబంధించి కొంతమేరకు ఎన్ఆర్ఇజిఎస్ లో పనులు చేసే అవకాశం ఉండవచ్చని, ఆ అంశాన్ని పరిశీలించాలని కలెక్టర్ డ్వామా పీడీ వెంకటరమణయ్యను ఆదేశించారు. బి. తాండ్రపాడు గంగమ్మ చెరువు కు సంబంధించి ఎన్‌జిటి తీర్పు ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కర్నూలు ఆర్‌డిఒను ఆదేశించారు.. జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ హంద్రీనీవా విస్తరణ పనుల పూర్తి, నీటి విడుదల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.. 77 చెరువులను ఎప్పటిలోపు నింపుతారని అధికారులను ప్రశ్నించారు. హంద్రీనీవా విస్తరణ పనులను త్వరలోనే పూర్తి చేసి, నీటిని విడుదల చేస్తామని, 77 చెరువులను నింపడానికి నాలుగు నెలల సమయం పడుతుందని హంద్రీనీవా ఎస్ఇ సమాధానమిచ్చారు. ఎమ్మెల్సీ బీటీ నాయుడు మాట్లాడుతూ ఐఎబి సమావేశాలు మొక్కుబడిగా కాకుండా, ఆచరణాత్మకంగా ఉండాలని అధికారులకు సూచించారు. వర్షాలు పుష్కలంగా ఉన్నందున సాగు, తాగునీరుకు పనికి వచ్చేలా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆదోనికి సంబంధించి బసాపురం సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ మరమ్మత్తుల కోసం ఇప్పటినుంచే జాగ్రత్త తీసుకోవాలని, గాజులదిన్నె ప్రాజెక్టును ముందుగానే నింపాలని ఎమ్మెల్సీ అధికారులకు సూచించారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణాన్ని చేపట్టడానికి ఈ సమావేశంలో తీర్మానం చేయాలని, ఈ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఓర్వకల్లు, కల్లూరు మండలాల్లోని అన్ని చెరువులను నింపాలని ఎమ్మెల్యే అధికారులను కోరారు. ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ ఆదోని సబ్ డివిషన్లో మైనర్ ఇరిగేషన్ శాఖకు సంబంధించి 4 ఏఇలు, ఒక డిఇ పోస్ట్ ఖాళీ గా ఉన్నాయని, ఒక్క ఇంజనీర్ కూడా లేకపోవడం వల్ల ప్రతిపాదనలు పంపడానికి ఇబ్బందిగా ఉందన్నారు.కలెక్టర్ స్పందించి ఈరోజు ఒక డిఇ, ఒక ఎఇ ని వెంటనే పోస్ట్ చేయాలని ఇరిగేషన్ ఎస్ఇ బాలచంద్రారెడ్డిని ఆదేశించారు.కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ కేసి కెనాల్, గాజుల దిన్నె ప్రాజెక్టుకు నీరు ఎప్పుడు ఇస్తారని అధికారులను ప్రశ్నించారు.. గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణం కోసం తీర్మానం చేయాలని సూచించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య,ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, జలవనరుల శాఖ ఎస్ఇ బాలచంద్రా రెడ్డి, హంద్రీనీవా ఎస్ఇ పాండురంగయ్య, ఆర్‌డిఒలు సందీప్ కుమార్, భరత్ నాయక్ , కెసి కెనాల్ ఇఇ ప్రతాప్, మైనర్ ఇరిగేషన్ ఇఇ శ్రీనివాసులు, జలవనరుల శాఖ డిప్యూటీ ఎస్ఇ మల్లికార్జున రెడ్డి, పిడబ్ల్యుడి డిఇ శ్రీనివాస్ నాయక్, గాజులదిన్నె డిఇ విజయ కుమార్, ఆర్‌డిఎస్ ప్రాజెక్ట్ ఇఇ, డిస్ట్రిబ్యూషన్ కమిటీ చైర్మన్ లు టిప్పు సుల్తాన్, రమాకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమ్మె జయప్రదానికి స్కూటర్ ర్యాలీ

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ఈనెల9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో సి క్యాంపులో స్కూటర్ ర్యాలీ ని సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి ఎస్.మునెప్ప ప్రారంభించారు. ఈ స్కూటర్ ర్యాలీ సి.క్యాంపు నుండి కలెక్ట ర్ ఆఫీస్, రాజ్ విహార్, ఆర్ఎస్ రోడ్డు, స్టేట్ బ్యాంక్ సెంటర్ మీదుగా కొండారెడ్డి బురుజు అంబేద్కర్ విగ్రహం వరకు సాగింది. ఈసందర్భంగా నిర్వహించిన సభలో సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ, ఎఐటియుసి నగర కార్యదర్శిచంద్రశే ఖర్, సిఐటియు నగర కార్యద ర్శులు సాయిబాబా, విజయ్, ఆటో యూనియన్ నాయకులు కె.ప్రభా కర్, కిట్టు లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గాన్ని యథేచ్ఛగా దో చుకోవడానికి శతాబ్ద సంవత్సరాల క్రితం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను హక్కులను మార్పు చేసిందన్నారు. నాలుగు కోడ్లను ముందు తీసుకురావడంతో వాటి అమలు కోసం అనేక ప్రయత్నాలు చేస్తూ మరొక పక్కన ట్రాన్స్‌పోర్టు రంగాన్ని మరింత సంక్షోభం లోకి నెట్టే విధంగా లైసెన్సు, ఎఫ్సీ ప్రైవేటుకు అప్పజెపుతుందన్నారు. అనేక రకాల చలాన ఫీజు లు పెంచడం ఇది చాలదన్నట్లు యాక్సిడెంట్లు జరిగితే ప్రధాన కారణం డ్రైవర్లేనని 106(1)(2) సెక్షన్ల కింద లక్షలాది రూపాయలు జరిమానా విధిస్తున్నారన్నారు. వీటికి వ్యతిరేకంగా కార్మిక వర్గం సంఘటితమై రైతు వ్యవసాయ కార్మికులు ఇతర ప్రజానీకాన్ని కలు పుకొని మోడీ విధానాలు ఉపసం హరించుకునే అంతవరకు ఉద్య మించాలన్నారు. ఎఐటియుసి అధ్య క్షులు వెంకటేశు లు, అంజి, సిఐటియు నగర అధ్యక్షులు అధ్యక్షులు నరసిం హులు,అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీని ఉద్దేశించి మాట్లాడుతున్న రాధాకృష్ణ

-విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కర్నూల్ డిఎస్‌పి జె.బాబు ప్రసాద్

సూది రెడ్డిపల్లె హత్య కేసులో నలుగురి అరెస్టు

-నేరానికి ఉపయోగించిన కత్తులు , బైకులు స్వాధీనం

-కర్నూల్ డిఎస్‌పి జె.బాబు ప్రసాద్

ప్రజాశక్తి కర్నూలు క్రైమ్

ఇటీవల కర్నూలు మండలం సూదిరెడ్డిపల్లె గ్రామంలో జరిగిన హత్య కేసులో నలుగురు నిందితులను అరెస్టు చేశామని కర్నూలు డిఎస్‌పి జె.బాబు ప్రసాద్ అన్నారు. సోమవారం కర్నూలు డిఎస్‌పి కార్యాలయంలో కర్నూలు తాలూకా సిఐ శ్రీధర్‌తో కలిసి ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. కేసు వివరాలను ఆయన వెల్లడించారు. కర్నూలు మండలం సూదిరెడ్డిపల్లె గ్రామంలో ఈనెల 1న ఆ గ్రామానికి చెందిన కురువ శేషన్న నివాసంలో రాత్రి సుమారు 7.45 గంటల ప్రాంతంలో హత్య ఘటన చోటు చేసుకుందన్నారు. ఈ ఘటనలో కురువ శేషన్న(54)ను అతని ఇంటి పక్కన ఉన్న కురువ పరుశరాముడు, అతని తమ్ముళ్లయిన కురువ విజయ కుమార్ అలియాస్ కుమార్, కురువ గోవిందు అలియాస్ చౌదరి, కురువ బీసన్న శేషన్న ఇంటిలోకి దౌర్జన్యంగా ప్రవేశించి ఇంట్లో నిద్రిస్తున్న శేషన్నను కత్తులతో దాడి చేసి హత్య చేశారన్నారు. మృతుడి కుడి కాలును నరికి బైకులపై తీసుకువెళ్లారన్నారు. ఈ హత్యకు పాత కక్షలే కారణమని డిఎస్‌పి తెలిపారు. ఈ మేరకు మృతుడి కూతురు శకుంతల ఫిర్యాదు మేరకు కర్నూలు తాలూకా పోలీసులు కేసు నమోదు చేశారన్నారు. ముద్దాయిల కోసం కర్నూలు డిఎస్‌పి ఆధ్వర్యంలో, కర్నూల్ తాలూకా సీఐ శ్రీధర్, ఎస్ఐ చంద్రశేఖర్ రెడ్డి, సిబ్బందిని బందాలుగా నియమించి గాలింపు చర్యలను చేపట్టారన్నారు. తదుపరి వచ్చిన సమాచారం మేరకు తాలూకా సిఐ, ఈనెల 6న సాయంత్రం 5.00 గంటల సమయంలో వెంగన్న బావి దగ్గర శివాలయం వెనుక వారిని అరెస్టు చేసామన్నారు. వారి దగ్గర నుండి నేరానికి ఉపయోగించిన కత్తులను, మోటార్ సైకల్‌ను స్వాధీనం చేసుకున్నామన్నారు. కేసును వేగంగా ఛేదించిన కర్నూలు సబ్ డివిజన్ డి. ఎస్‌పి జె.బాబు ప్రసాద్ వారి సిబ్బందిని, జిల్లా ఎస్‌పి విక్రాంత్ పాటిల్ అభినందించారు.

ఘనంగా మొహర్రం పీర్ల నిమజ్జనం

ప్రజాశక్తి-సి బెళగల్

సి బెళగల్ మండలంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా మొహర్రం పీర్ల నిమజ్జనం నిర్వహించారు. భక్తులు, భక్తదులు పెద్ద సంఖ్యలో పాల్గొని మత సామరస్యాలకు అతీతంగా సంబరాలను చేపట్టారు. ఊరేగింపుగా ఉత్సవ వేడుకల్లో పెద్దలు, పిల్లలు, యువత, వృద్ధులు పాల్గొని నాటి పోరాట యోధుల వీర మరణం పొందిన తీరును స్మరించుకొన్నారు.

లేబర్ కోడ్లను రద్దు చేయాల్సిందే

ప్రజాశక్తి-పత్తికొండ

కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చిన నూతన లేబర్ కోడ్లను రద్దు చేసేంతవరకు పోరాటం ఆగదని సిఐటియు జిల్లా నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం పత్తికొండ ఈశ్వర్ రెడ్డి భవనంలో సిఐటియు నాయకులు సార్వత్రిక సమ్మె పోస్టర్లను విడుదల చేశారు. సిఐటియు జిల్లా నాయకుడు వెంకటేశ్వర్ రెడ్డి, మండల కార్యదర్శి గోపాల్, సిఐటియు నాయకులు రవిచంద్ర మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులను కాల రాస్తే సహించేది లేదని అన్నారు. 44 లేబర్ కోడ్ల ను కుదించి 4 లేబర్ కోడ్లు తీసుకురావడం దారుణం అన్నారు. 8 గంటల పని విధానాన్ని 10 గంటలు పెంపును తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులను, కర్షకులను వేధిస్తే ప్రభుత్వాలకు పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. ఈనెల 9న నిర్వహించే సార్వత్రిక సమ్మెలో పార్టీలకు అతీతంగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సానుభూతిపరులు రంగస్వామి, బాష, తదితరులు పాల్గొన్నారు.

సి బెళగల్ : ఈ నెల 9న దేశ వ్యాప్తంగా చేపట్టే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు ప్రాంతీయ నాయకులు జె మోహన్ కోరారు. సోమవారం మండలంలోని ప్రజాసంఘాల ముఖ్య నాయకులతో, కార్యకర్తలతో సమీక్షించి కరపత్రాలను విడుదల చేశారు. కాంగ్రెస్ పాలనలో అవినీతి, అక్రమాలు, నిరుద్యోగ సమస్యలు, ప్రజాసంక్షేమం పూర్తిగా కుంటూ పడిందంటూ ప్రచారాలు చేసుకొని 2014లో బిజెపి అధికారంలోకి వచ్చిందన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చాక ప్రతి సామాన్యుడి జీవితం అదోగతి అయ్యిందన్నారు. సమస్యలు తిరోగమనంలోకి వెళ్లాయని ముఖ్యంగా కార్మికుల పొట్టకొట్టె లేబర్ కోడ్లు తెచ్చి పెట్టి హిందూ దర్మం మాటున, భక్తి చాటున అనేక సంక్షేమం పక్కదారి పట్టించారన్నారు. ప్రశ్నించేందుకు ఈ నెల 9 న దేశ వ్యాప్తంగా సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలనీ కోరారు.

పత్తికొండలో ప్రత్యేక అనుబంధాన్ని ఆవిష్కరిస్తున్న సిఐటియు నాయకులు

సిబెలగల్ లో సమ్మెపోస్టర్‌ను విడుదల చేస్తున్న నాయకుల

కర్నూలు కలెక్టరేట్ : ఈనెల తొమ్మిదిన కేంద్ర కార్మిక సంఘాలు చేపట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా జిల్లా సహాయ కార్యదర్శి బి.నాగన్న పేర్కొన్నారు. ఓర్వకల్లు, నన్నూరు గ్రామాల పరిధిలో సార్వత్రిక సమ్మె జయప్రదానికి సన్నాహక సమావేశాలు నిర్వహించారు. రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన జరిగిన బి.నాగన్న మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేస్తూ లేబర్ కోడ్‌లను తీసుకువచ్చిందన్నారు. ఈనెల 9న కేంద్ర కార్మిక సంఘాలు చేపడుతున్న సార్వత్రిక సమ్మెలో కార్మికులు, రైతులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు మహేష్, వెంకటేశ్వర్లు, మధు తదితరులు పాల్గొన్నారు.

14న విద్యుత్ సౌధ ఎదుట ధర్నా

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు కార్పొరేషన్ పరిధిలోని ఇందిరా గాంధీ నగర్‌లో సిపిఎం పార్టీ 43వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్లపై పోరుబాట కార్యక్రమాన్ని ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు స్మార్ట్ మీటర్ పెట్టడం వల్ల ప్రజలపై పడుతున్న బారాలపై అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంచుతూ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్నర్ మీటింగ్ లలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి.రాముడు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కూటమి తెలుగుదేశం నాయకులు చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే కరెంటు చార్జీలు పెంచమని ఒక యూనిట్ కరెంటు రూపాయికి ఇస్తామని ప్రజలకు హామీ ఇచ్చామని అన్నారు. గతంలో ఉన్న జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజల పైన కరెంటు చార్జీల భారం, ట్రూఅప్ చార్జీల భారం వేసి బాదుడే బాదుడు చేస్తుందని, వీధివీధినా గ్రామ గ్రామాన ప్రచారం చేశారని, అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ మాటను పక్కనపెట్టి ఈ సంవత్సర కాలంలో రూ.20వేల కోట్ల ట్రూఆప్ చార్జీల భారాన్ని ప్రజలపై వేశారని అన్నారు. స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ ప్రజలందరూ ముక్తకంఠంతో మా ఇంట్లో స్మార్ట్ మీటర్ బాంబు పెట్టొద్దని నినదించాలన్నారు. విద్యుత్ ఎస్ఇ కార్యాలయం ముందు ఈనెల 14న ఉదయం 10 గంటలకు జరుగు ధర్నాలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ సిపిఎం కరపత్రం పై వేసిన క్యూఆర్ కోడును గూగుల్ క్రోమ్ ద్వారా స్కాన్ చేసి ముఖ్యమంత్రి నిరసన తెలపాలని ప్రజలను కోరారు. సిపిఎం నాయకులు ఎం. భాస్కర్, ఆర్ .మద్దిలేటి, యు.విజయ్ కుమార్, గోపాల్, టి.శ్రీనివాసులు, ఎస్.చాంద్‌బాషా, హుస్సేన్ వార్డు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టి.రాముడు,

ప్రజా సమస్యల పట్ల అలసత్వం వద్దు

జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ప్రజా సమస్యల పరిష్కారం పట్ల అధికారులు అలసత్వం తగదని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు. కాల్ సెంటర్ ఫీడ్ బ్యాక్ ద్వారా సమస్యల పరిష్కారంపై ప్రజల అభిప్రాయాలు తీసుకుంటున్నారన్నారు. ఇందుకు సంబంధించి కొన్ని మండలాల నుంచి ప్రజలు ఫిర్యాదులు చేశారన్నారు. ప్రజల నుండి సానుకూల స్పందన ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకుని సరిదిద్దుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అధికారులు ప్రజలతో బాగా మాట్లాడి, వారి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు. రానున్న 10 రోజుల్లో బిఎల్‌ఒలను అపాయింట్‌మెంట్ చేసే విధంగా చర్యలు చేపట్టాలని రెవెన్యూ అధికార యంత్రాంగాన్ని ఆయన ఆదేశించారు. బిఎల్‌ఒలు చాలా మంది బదిలీలు అయ్యారని, ఈసారి స్పెషల్ సమ్మరీ రివిజన్ ఉండదని , ఇంటెన్సివ్ రివిజన్ ఉంటుందని, రానున్న 10 రోజుల్లో ప్రతి పోలింగ్ బూత్‌లో బిఎల్‌ఒలను నియమించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇఆర్‌ఒలను ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య, డిఆర్‌ఒ సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పిడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వినతులు స్వీకిస్తున్న కలెక్టర్ రంజిత్‌బాషా

ఆ ఎమ్మెల్యేలకు అవమానం

- వైద్యుల రిజిస్ట్రేషన్ యూనిట్ ప్రారంభోత్సవానికి పిలుపు కరువు

- ఘటనపై కార్యకర్తల మండిపాటు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు నగరంలో జిజిహెచ్ పరిధిలో శనివారం ప్రారంభించిన వైద్యుల రిజిస్ట్రేషన్ యూనిట్ ప్రారంభంలో ఆ ఎమ్మెల్యేలకు అవమానం ఎదురయింది. ప్రోటోకాల్‌ను అనుసరించాల్సిన ఆస్పత్రి అధికారుల తీరు ప్రస్తుతం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. కర్నూలు నగర పరిధిలో మూడు నియోజకవర్గాలు కలిసి ఉన్నాయి. ఆస్పత్రిలో ప్రారంభించిన వైద్యుల రిజిస్ట్రేషన్ యూనిట్ ప్రారంభోత్సవానికి ప్రోటోకాల్‌ను అనుసరించి కర్నూలు, పాణ్యం, కోడుమూరు ఎమ్మెల్యేలను ఆహ్వానించాల్సి ఉంది. కాగా ఈ కార్యక్రమానికి కర్నూలు నియోజకవర్గంలో నుంచి ప్రతినిధి అయిన మంత్రి టిజి.భరత్‌ను ఆహ్వానించారు. ఇక్కడ వరకూ ఎవరు తప్పు పట్టడం లేదు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరికి కనీస పిలుపు లేదన్న విమర్శ వినిపిస్తోంది. వైద్య కళాశాల అధికారుల పట్ల తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సదరు ఎమ్మెల్యేల అనుచరులు కార్యకర్తల్లో తమ నాయకులను అవమానించారంటూ ఆగ్రహావేశాలను వెల్లగక్కుతున్నారు. దళిత ఎమ్మెల్యే అని తమ నాయకుడిని అవమానిస్తున్నారా అన్న ఆవేదనను కూడా కోడుమూరు నియోజకవర్గ టిడిపి కార్యకర్తలు వెలుగుచున్నారు. ఈ అవమానం వెనుక కేవలం అధికారుల హస్తమేనా లేక రాజకీయ కుట్రకోణం ఏదైనా దాగి ఉందా అన్న అనుమానాలను వెలిబుచ్చుతున్నారు.

రిషిత ఆత్మహత్య విచారకరం : బీవీ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఆస్పత్రిలో విచారిస్తున్న ఎమ్మెల్యే బీవీ

బనవాసి గురుకుల బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న తిరుపతి జిల్లాలోని చింతవరం గ్రామానికి చెందిన విద్యార్థి రిషిత ఆత్మహత్య చేసుకోవడం విచారకరమని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి తెలిపారు. సోమవారం విద్యార్థిని మృతదేహాన్ని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌తో కలిసి ఆస్పత్రిలో పరిశీలించారు. తల్లిదండ్రులను వదిలి దూరంగా చదువుకోవడం ఇష్టం లేకనే ఉరి వేసుకున్నట్లు తోటి విద్యార్థినులు ఎమ్మెల్యేకు వివరించారు. ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ... తల్లిదండ్రులకు దూరంగా ఉండి చదువుకోవడం ఇష్టం లేక విద్యార్థిని రిషితా భావోద్వేగానికి గురై ఆత్మహత్య చేసుకోవడం దురదృష్టకరమన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు చెప్పేది మంచి భవిష్యత్తు కోసమేనని, ఇటువంటి ఆవేశపు నిర్ణయాలతో వారికి కడుపుకోత మిగిలించవద్దని కోరారు.

విద్యార్థి మృతిపై విచారణ చేపట్టాలి

- వైసిపి ఇన్‌ఛార్జీ బుట్టా రేణుక

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

వివరాలు తెలుసుకుంటున్న బుట్టా రేణుక

బనవాసి గురుకుల విద్యార్థి రిషిత మృతిపై సమగ్ర విచారణ చేపట్టాలని వైసిపి ఇన్‌ఛార్జీ బుట్టా రేణుక, బుట్టా ఫౌండేషన్ ఛైర్మన్, వైసిపి సీనియర్ నాయకులు బుట్టా నీలకంఠ కోరారు. సోమవారం ప్రభుత్వాస్పత్రిలో రిషిత మృతదేహాన్ని సందర్శించారు. కళాశాలలో చదువుతున్న ఫస్ట్ ఇయర్ రిషిత క్లాస్ రూమ్ విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు మనోధైర్యంతో ఉండాలని, మీపై తల్లిదండ్రులు ఆశలు పెట్టుకుంటారని తెలిపారు. ఏ సమస్యలు వచ్చినా అధికారులతో కానీ, ఉపాధ్యాయులతో మాట్లాడి పరిష్కరించుకోవాలని సూచించారు. వైసిపి పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప, మున్సిపల్ వైస్ ఛైర్మన్ నజీర్ అహ్మద్, జిల్లా అధికార ప్రతినిధి కె.సునీల్ కుమార్, చేనేత జిల్లా అధ్యక్షులు ఎంకె.శివప్రసాద్, జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు మహబూబ్ బేగ్, నాయకులు పాల శ్రీనివాసరెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు కోటకొండ నరసింహులు, నియోజవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు విశ్వనాథ, రమేష్, జిల్లా మేధావుల ఫోరం కార్యదర్శి అగ్రహారం నాగిరెడ్డి, జిల్లా బూత్ కమిటీ కార్యదర్శి బైలుప్పల నాగభూషణ్ రెడ్డి, పట్టణ కార్యదర్శి రాముడు, 18వ వార్డు సోమేష్, ఫయాజ్, గౌస్, యూసుఫ్, కొండాపూర్ ఖలీల్ పాల్గొన్నారు.

9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

- వ్యకాస జిల్లా అధ్యక్షులు వీరశేఖర్

ప్రజాశక్తి - దేవనకొండ

దేవనకొండ : సమావేశంలో మాట్లాడుతున్న వీరశేఖర్

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని వ్యకాస జిల్లా అధ్యక్షులు బి.వీరశేఖర్, సిఐటియు మండల కార్యదర్శి ముక్కెళ్ల అశోక్ కోరారు. సోమవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ఉద్యోగ, ప్రజా వ్యతిరేక విధానాలపై అందరూ ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. వ్యకాస మండల ఉపాధ్యక్షులు యూసుఫ్ బాషా, సిఐటియు మండల సీనియర్ నాయకులు నాగేష్, మండల అధ్యక్షులు పాండు పాల్గొన్నారు. **ఆస్పరి**లోని సిపిఐ కార్యాలయంలో సిఐటియు, ఎఐటియుసి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. సిఐటియు మండల అధ్యక్షులు రామాంజనేయులు, ఎఐటియుసి తాలూకా అధ్యక్షులు కృష్ణమూర్తి మాట్లాడుతూ... ఈనెల 9న చేపట్టే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. మండల సహాయ కార్యదర్శి రాజశేఖర్, ఎఐటియుసి అధ్యక్షులు చంద్రశేఖర్, గౌరవాధ్యక్షులు హనుమంతు, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రవి పాల్గొన్నారు.

యూరియా లభ్యతపై అపోహలు వద్దు : ఎఒ

ప్రజాశక్తి - మంత్రాలయం

రైతులకు అవసరమైన యూరియా లభ్యతపై అపోహలు వీడాలని ఎఒ జీరా గణేష్ కోరారు. సోమవారం మండలంలోని మాలపల్లి గ్రామంలో ఉన్న వైభవ్ ట్రేడర్స్, ఉరుకుంద ఈరన్న ట్రేడర్స్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసి స్టాక్ వివరాలను, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలో రైతులకు యూరియా కొరత లేదని, కేవలం 46 శాతం మాత్రమే దొరుకుతుందనే పుకార్లు నమ్మవద్దని తెలిపారు. ప్రతి రైతు సేవా కేంద్రాల్లోనూ, మంచాల వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయంలోనూ, ఎరువుల దుకాణాల్లోనూ అందుబాటులో ఉన్నాయని చెప్పారు. దుకాణాల్లోనూ ప్రభుత్వం నిర్ణయించిన ధరకే అమ్మాలని దుకాణాల నిర్వాహకులకు ఆదేశించినట్లు తెలిపారు. అనంతరం మాధవరం గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో కొనుగోలు చేసిన యూరియా బస్తాలను రైతులకు పంపిణీ చేశారు.

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు

ప్రజాశక్తి - కోసిగి

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరుతూ ఈనెల 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి.అంజిబాబు కోరారు. సోమవారం సిఐటియు మండల కార్యదర్శి రాముడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను తెచ్చిందని, వీటిని

కోసిగిలో కరపత్రాలను విడుదల చేస్తున్న సిఐటియు, అంగన్వాడీలు

వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ప్రభుత్వ సంస్థల ప్రయివేటీకరణ ఆపాలని కోరారు. స్కీముల్లో పనిచేసే వారిని కార్మికులుగా గుర్తించాలని, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అసంఘటిత కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని కోరారు. రైతుసంఘం మండల నాయకులు వీరేష్, అంగన్వాడీ యూనియన్ నాయకులు హెప్సిబారాణి, లూసమ్మ, ఆశావర్కర్స్ యూనియన్ నాయకులు వెంకటమ్మ, సుజాత, విఆర్ఎ యూనియన్ నాయకులు రాజు, శాంతరాజు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు వీరేష్, కెవిపిఎస్ నాయకులు హనుమంతు పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు**లోని 4వ క్లస్టర్‌లో కార్మికుల సమావేశం నిర్వహించారు. సిఐటియు మండల కార్యదర్శి బి.రాముడు, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు జె.నాగరాజు, బి.కేశన్న మాట్లాడారు. ఈనెల 9న దేశవ్యాప్త సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అలాగే సుందరయ్య భవనంలో ఆటో కార్మికులు సమ్మె గోడపత్రికలు విడుదల విడుదల చేశారు. రవాణా రంగ కార్మికులకు నష్టం కలిగించే జిఒ 21న రద్దు చేయాలని సిఐటియు తాలూకా కార్యదర్శి బి.రాముడు కోరారు. ఆటో యూనియన్ నాయకులు వేణు, ఆమోస్, శివ, రాఘవేంద్ర, షబ్బీర్, బాబు, ఆది, వీరన్న గౌడ్ పాల్గొన్నారు. **గోనెగండ్ల**లోని బస్టాండ్ వద్ద ఆశావర్కర్స్, అంగన్వాడీ, సిఐటియు, ఆటో యూనియన్, కెవిపిఎస్ నాయకులు సమ్మె కరపత్రాలను విడుదల చేశారు. సిపిఎం శాఖ కార్యదర్శి కరుణాకర్, సిఐటియు నాయకులు నబీ రుసూల్, అంగన్వాడీ యూనియన్ నాయకులు నాగలక్ష్మి, ఆశా వర్కర్స్ నాయకులు దాసరి సుజాత, ఎం.లక్ష్మి, పంచాయతీ కార్మికులు మునెప్ప, ఆటో యూనియన్ నాయకులు వీరన్న గౌడ్, లాజర్, రాజు, మాబాష, బాబు, వీరేష్, వలీ పాల్గొన్నారు.

ఆర్‌డిఎస్ వద్ద దిగువకు ప్రవహిస్తున్న వరద నీరు

ఆర్‌డిఎస్‌కు జలకళ

ప్రజాశక్తి - కోసిగి

కర్ణాటక, ఆంధ్రాలో కురిసిన వర్షాలు, తుంగభద్ర జలాశయం నుంచి నీటిని దిగువకు వదలడంతో ఆర్‌డిఎస్ జలకళ సంతరించుకుంది. మండలంలోని అగసనూరు గ్రామ సమీపంలో ఉన్న రాజోలి బండ డైవర్షన్ స్కీమ్ (ఆర్‌డిఎస్) వద్ద సోమవారం ఆనకట్టపై నిండుకుండలా దిగువకు నీరు ప్రవహిస్తోంది. నదీతీర గ్రామాల ప్రజలు నీటిని చూసి ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఆనకట్టపై దాదాపు 5 అడుగుల నీరు దిగువకు ప్రవహిస్తోంది. ఇప్పటికే కురిసిన వర్షాలు, ఆర్‌డిఎస్‌కు చేరిన నీటితో చుట్టుపక్కల ఉన్న రైతులు పంటలు సాగు చేశారు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో నదీతీర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. తుంగభద్ర నదిలో చేపల వేటకు వెళ్లరాదన్నారు. నిండుకుండలా ఉన్న ఆర్‌డిఎస్ నీటిని మండలంలో ఉన్న మూగలదొడ్డి, పులికనుమ, దుద్ది రిజర్వాయర్లకు పంపింగ్ చేసి రిజర్వాయర్‌లో నీటిని నింపితే రాబోయే వేసవిలో తాగు, సాగునీటికి ఉపయోగపడుతుందని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

9న సమ్మెను జయప్రదం చేయండి

- సిఐటియు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

ప్రజాశక్తి - ఆదోని

కార్మిక హక్కుల పరిరక్షణకు ఈనెల 9న చేపట్టే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఈరన్న, ఎఐటియుసి జిల్లా నాయకులు అజయ్‌బాబు కోరారు. సోమవారం మున్సిపల్ మైదానం నుంచి ప్రభుత్వాస్పత్రి, శ్రీనివాస భవన్ మీదుగా భీమాస్ స్కూల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పోరాడి సాధించుకున్న చట్టాలను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని, హక్కుల సాధనకు ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని కోరారు. లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం కోసం సమగ్ర చట్టం తీసుకురావాలని, అంగన్వాడీలకు, ఆశావర్కర్లకు వేతనాలు ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈనెల 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు. సిఐటియు నాయకులు తిప్పన్న, గోపాల్, మండల కార్యదర్శి వీరారెడ్డి, వెంకటేష్, ఎఐటియుసి నాయకులు వెంకప్ప, నాగరాజు, ఐఎఫ్‌టియు నాయకులు మల్లికార్జున, మణి, వెంకప్ప ఉన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఈరన్న

అంకితభావంతో విద్యాబోధన

- రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు
- పలు అవార్డులు జగన్నాథం సొంతం

ప్రజాశక్తి - హొళగుంద

అంకితభావంతో ఉపాధ్యాయ వృత్తిని కొనసాగిస్తూ ఎందరో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసిన హొళగుంద ఎంఇఒ జగన్నాథం ఆదర్శ గురువుగా మన్ననలు అందుకున్నారు. తాను పనిచేసిన ఏ పాఠశాలలోనైనా ప్రత్యేక శైలిని కనబరుస్తూ గ్రామస్తుల ఆదరాభిమానాలు చూరగొన్నారు. విధి నిర్వహణలో నిబద్ధత, నిజాయితీతో పని చేశారు. ఉపాధ్యాయ వృత్తిలో 40 ఏళ్లుగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన జగన్నాథంపై ప్రత్యేక కథనం...

బోధనోపకరణాల ద్వారా విద్య బోధన

ప్రాథమిక దశలో చదువుకునే విద్యార్థులకు సులువుగా పాఠ్యాంశాలు అర్థమయ్యేందుకు బోధనోపకరణాల ద్వారా విద్య బోధన చేశారు. పాఠ్యాంశాల్లోని విషయాలను ఉదాహరణాలతో చెబుతూ పిల్లల మనస్సుకు హత్తుకునేలా బోధించేవారు. ఏ పాఠశాలకు వెళ్లినా అక్కడ చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సాధించేవారు. ప్రభుత్వ విద్యార్థులకు అందించే ప్రతిదీ వారికి అందేలా చూశారు.

రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

విద్యా బోధనలో ఆయన సేవలను గుర్తించి 2010లో ప్రభుత్వం రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందించింది. రవీంద్ర భారతిలో విద్యాశాఖ కమిషనర్, మంత్రుల చేతులమీదుగా అవార్డు అందుకున్నారు. 2006లో జిల్లాస్థాయి, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వచ్చింది. మండల స్థాయి, క్లస్టర్ స్థాయిలో ఎన్నో అవార్డులను సొంతం చేసుకున్నారు.

పాఠశాల భవన నిర్మాణానికి స్థలం కొనుగోలుకు విరాళం

ఆస్పరి మండలం శంకరబండ ప్రాథమిక పాఠశాలలో అదనపు గదుల నిర్మాణానికి స్థలం కొనుగోలుకు రూ.10 వేలు విరాళం ఇచ్చారు. రెండు సెంట్ల స్థలానికి రూ.20 వేలు కాగా అందులో రూ.10 వేలు సొంతంగా ఇచ్చారు. పాఠశాలలో చదివే విద్యార్థుల్లో నోటు పుస్తకాలు కొనే స్తోమత లేని విద్యార్థులకు చేయూతనందించారు.

సాహిత్యంపై మక్కువ

సాహిత్య సమ్మేళనాలు, అష్టావధానం వంటి కార్యక్రమాల్లో పాల్గొనేవారు. మహనీయుల మహితోక్తులు పుస్తకాలు రచించారు.

ఉద్యోగ జీవితం ఎంతో సంతృప్తినిచ్చింది

- జగన్నాథం ఎంఇఒ

40 ఏళ్ల ఉద్యోగ జీవితం ఎంతో సంతృప్తినిచ్చింది. తనతో చదువుకున్న విద్యార్థులు ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. పేద విద్యార్థులకు చదువు చెప్పడంలో ఎంతో సంతృప్తి ఉంటుంది.

అవార్డు అందుకుంటున్న ఎంఇఒ జగన్నాథం (ఫైల్)

ఎస్ఎస్ ట్యాంకు పటిష్టతకు చర్యలు

- పరిశీలనకు సెంట్రల్ డిజైన్ కమిటీ రాక
- మున్సిపల్ ఇంజినీర్ వెంకట చలపతి రెడ్డి

ప్రజాశక్తి - ఆదోని

పట్టణ ప్రజల దాహార్తి తీర్చే ఎస్ఎస్ ట్యాంకు పటిష్టతకు చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ ఇంజినీర్ వెంకట చలపతి రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన ఛాంబర్‌లో మాట్లాడారు. బస్వాపురం ఎస్ఎస్ ట్యాంకు శిథిలావస్థకు చేరుకోవడంతో పలుమార్లు మరమ్మతులు జరిగాయన్నారు. మళ్లీ సైడ్ గోడలు కుంగడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సెంట్రల్ డిజైనింగ్ అధికారులకు లేఖ రాశామని తెలిపారు. పరిశీలించేందుకు ప్రత్యేకంగా సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్ కమిటీ ఆఫ్ చీఫ్ ఇంజినీర్ బృందం బుధవారం వస్తోందని చెప్పారు. ఎస్ఎస్ ట్యాంకు కుంగిపోవడం, ఇప్పటికే చాలా వరకు సిసి లైనింగ్ కుంగిపోవడంతో మరమ్మతులకు తీసుకోవాల్సిన చర్యలు, సమస్య శాశ్వత పరిష్కారం, తాత్కాలిక పరిష్కారం కోసం తీసుకోవాల్సిన చర్యల గురించి ఈ కమిటీ సిఫారసు చేస్తుందని తెలిపారు. ఈనెల 9న కమిటీలోని ఇంజినీరింగ్ నిపుణులు ఎస్ఎస్ ట్యాంకును పరిశీలిస్తారని చెప్పారు. నిధుల అవసరాన్ని గుర్తించి నివేదిక తయారు చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఎమ్మెల్యే పార్థసారథితో పాటు ఇంజినీరింగ్ నిపుణుల బృందం, మున్సిపల్ ఎస్సీ రామ్మోహన్ రెడ్డి పరిశీలనకు వస్తున్నారని చెప్పారు.

టిడిపితోనే బంగారు భవిష్యత్తు

- ఎమ్మెల్యే బీవీ, ఎమ్మెల్సీ బీటీ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

టిడిపితోనే రాష్ట్రానికి బంగారు భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయ నాగేశ్వరరెడ్డి, ఎమ్మెల్సీ బీటీ.నాయుడు తెలిపారు. సోమవారం పట్టణంలోని 30, 31వ వార్డుల్లో సుపరిపాలనలో తొలి అడుగు నిర్వహించారు. ఎమ్మెల్యే బీవీ, ఎమ్మెల్సీ బీటీ ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పింఛన్లు, తల్లికి వందనం లబ్ధిదారుల సమస్యలు, తాగునీటి సమస్య, వీధి దీపాలు, చెత్త సేకరణ, పారిశుధ్యం, విద్యుత్ స్తంభాల మార్పిడి వంటి సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. **ఆదోని** పట్టణంలోని మండగిరి ప్రాంతంలోని ఆర్‌టిసి కాలనీలో సుపరిపాలనకు తొలిఅడుగు వార్డు ఇన్‌ఛార్జీ శ్రీనివాస ఆచారి అధ్యక్షతన నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, నియోజకవర్గ అబ్జర్వర్, ఎపి విత్తన అభివృద్ధి సంస్థ ఛైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి, మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె ఆది కృష్ణమ్మ, జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి భూపాల్ చౌదరి, రాష్ట్ర కార్యదర్శులు శ్రీకాంత్ రెడ్డి, ఉమ్మి సలీం, మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి అప్సర బాష హాజరయ్యారు. టిడిపి సీనియర్ నాయకులు రామస్వామి, ఫక్రుద్దీన్, లక్ష్మీనారాయణ, బాలాజీ, బుద్ధారెడ్డి, వాల్మీకి తిమ్మప్ప, అయ్యన్న, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి, ఆరేకల్ రామకృష్ణ, సోము, నీలకంఠప్ప, రామచంద్ర, మదిరే వీరేష్, రంగస్వామి నాయుడు, మల్లేష్, షేక్షావలీ, చాంద్ బాషా, రవి, మహిళా నాయకులు సాధిక బేగం ఉన్నారు. **మంత్రాలయం** మండలం వగరూరు గ్రామంలో సుపరిపాలనకు తొలిఅడుగు నిర్వహించారు. గ్రామానికి చేరుకున్న టిడిపి ఇన్‌ఛార్జీ ఎన్.రాఘవేంద్ర రెడ్డికి డప్పులతో స్వాగతం పలికి శాలువా, గజ మాలలు వేసి సన్మానించారు. అనంతరం ఇంటింటికీ తిరిగి కర పత్రాలు అందజేశారు. తెలుగు రైతు జిల్లా అధికార ప్రతినిధి చావిడి వెంకటేష్, సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, చంద్ర, లక్ష్మన్న, బెస్త పవన్ కుమార్, సొసైటీ అధ్యక్షులు రాఘమ్మ, నాయకులు పవన్ కుమార్ రెడ్డి, గోపాల్, వీరారెడ్డి, లింగప్ప, హైస్కూల్ ఛైర్మన్ నరసింహులు, మాజీ సర్పంచి ఏసన్న, డీలర్లు కురువ నాగరాజు, ఈరన్న, జయరాం గౌడ్, చాకలి అయ్యప్ప, దస్తగిరి, ఖాదర్, రాజు పాల్గొన్నారు. ఎస్ఐ శివాంజల్ సిబ్బందితో తగిన భద్రత కల్పించారు.

ఎమ్మిగనూరులో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బీవీ, ఎమ్మెల్సీ బీటీ

ఆదోనిలో మాట్లాడుతున్న నాయకులు

మంత్రాలయంలో రాఘవేంద్రరెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

ఆర్‌టిసి బస్టాండ్ వద్ద సిసి రోడ్డు

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలోని ఆర్‌టిసి బస్టాండ్ వద్ద బస్సు ప్రాంగణానికి వెళ్లేందుకు సిసి రోడ్డు ఏర్పాటు చేశారు. సోమవారం ఆర్‌టిసి బస్టాండ్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం కొత్త సిసి రోడ్డును వేయించారు. ఇటీవల ఆర్‌టిసి బస్టాండ్ ఆధునికీకరణకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. మురుగుదొడ్ల మరమ్మతులు, తాగునీటి సౌకర్యం, కొత్త కుర్చీల ఏర్పాటు, ప్లాట్ ఫారం నెంబర్లపై వివిధ ఊళ్లకు సర్వీసులు తెలిపే స్టిక్కర్లు అంటించి కొత్తదనం తెచ్చారు.

5,100 యూరియా బస్తాలు అందించాం : ఎఒ

ప్రజాశక్తి- దేవనకొండ

మండలంలోని దేవనకొండ, అలారుదిన్నె, గుండ్లకొండ రైతు సేవా కేంద్రాలు, డిసిఎంఎస్ నుంచి 5,100 యూరియా బస్తాలను రైతులకు అందించామని ఎఒ ఉషారాణి తెలిపారు. సోమవారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మరో రెండు రోజుల్లో 1000 బస్తాలు ఆయా కేంద్రాలకు వస్తాయని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. రైతులు సాగు చేసిన పంటలకు అధిక మోతాదులో యూరియా వేసుకోరాదని, అనవసరంగా యూరియా బస్తాలను రైతులు స్టాక్ ఉంచుకోకుండా అవసరం మేరకు తీసుకోవాలని కోరారు.

వంద శాతం సబ్సిడీతో పండ్ల మొక్కలు పంపిణీ

ప్రజాశక్తి- కోసిగి

వంద శాతం సబ్సిడీ కింద రైతులకు రాష్ట్ర ప్రభుత్వం పండ్ల మొక్కలు అందిస్తోందని టిడిపి మంత్రాలయం ఇన్‌ఛార్జీ ఎన్.రాఘవేంద్రారెడ్డి, ఎంపిడిఒ ఈశ్వరయ్య స్వామి, ఏపీవో ఖాలిక్ తెలిపారు. సోమవారం రైతులకు పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. వారు మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని హరితాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నారని తెలిపారు. మండలంలో మొదటి విడతగా ఉపాధి హామీ చట్టం కింద వంద శాతం సబ్సిడీతో రైతు పొలాల్లో వేసే పంటతో పాటు పండ్ల తోటల పెంపకం, అదనపు ఆదాయం కోసం 59 ఎకరాల్లో 37 మంది రైతులకు 2,830 నేరేడు మొక్కలు, 3.5 ఎకరాల్లో 2 రైతులకు 294 మామిడి మొక్కలు, 1.5 ఎకరాల్లో ముగ్గురు రైతులకు 2,400 మొక్కలు పంపిణీ చేశారు. టిడిపి నాయకులు నర్సిరెడ్డి, గోపాల్, రంగారెడ్డి, బసవరాజు, రామాంజి పాల్గొన్నారు.

అధ్వానంగా గ్రామీణ రహదారులు

- పట్టించుకోని కూటమి ప్రభుత్వం - ఎమ్మెల్యే విరుపాక్షి

ప్రజాశక్తి - చిప్పగిరి

నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే రహదారులన్నీ చాలా అధ్వానంగా తయారయ్యాయని, వాటన్నింటికీ తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ఎమ్మెల్యే బి.విరుపాక్షి డిమాండ్ చేశారు. సోమవారం చిప్పగిరిలోని వారి క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని చిప్పగిరి నుంచి ఏరూరు, డేగలహాల్ మీదుగా వెళ్లే రహదారి అంతా గుంతలు పడి కంకర తేలి అధ్వానంగా తయారయిందని తెలిపారు. వాహనాలు వెళ్లాలంటే కూడా చాలా ఇబ్బంది పడుతున్నారని, వెంటనే ప్రభుత్వం స్పందించి మరమ్మతులు చేపట్టాలని చెప్పారు. నియోజకవర్గంలోని పలు మండలాల్లో గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే రహదారులన్నీ ఇదే రకంగా ఉన్నాయని, వాటన్నింటికీ మరమ్మతులు చేపట్టాలని కోరారు. వర్షాకాలం రహదారులు బాగుంటే తప్ప వెళ్లలేని పరిస్థితి ఉందన్నారు. అలాగే చిప్పగిరి నుంచి దౌల్తాపురం మీదుగా నంచర్లకు వెళ్లే రహదారి పనులు నిలిచిపోయాయని, వెంటనే పూర్తి చేయాలని కోరారు. అన్నదాత సుఖీభవ నిధులను ప్రభుత్వం ఎప్పుడు అందిస్తుందా అని రైతులు ఎదురుచూస్తున్నారన్నారు. ప్రభుత్వం ఆలస్యం చేయకుండా రైతుల పెట్టుబడుల కోసం అన్నదాత సుఖీభవ నిధులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ పుల్లయ్య

10న పేరెంట్స్, టీచర్స్ మీటింగ్

- ఎంపిడిఒ పుల్లయ్య, ఎంఇఒలు

ప్రజాశక్తి - నందవరం

మండలంలో ఈనెల 10న జరిగే పేరెంట్స్, టీచర్స్ మీటింగ్‌ను విజయవంతంగా నిర్వహించాలని ఎంపిడిఒ పుల్లయ్య, ఎంఇఒలు రామాంజనేయులు, రఘునాథ్ కోరారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంఇఒల ఆధ్వర్యంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎంపిడిఒ పుల్లయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తల్లికి వందనం డబ్బులు ఎంతమందికి వచ్చాయో, ఎంతమందికి రాలేదో వివరాలను సేకరించాలని సూచించారు. వారికి ఎందుకు మంజూరు కాలేదో తెలుసుకొని విద్యార్థుల తల్లిదండ్రులకు సంబంధిత డాక్యుమెంట్లతో సహా సచివాలయ అధికారులకు అందజేయాలన్నారు.

'నిందితులపై కేసు నమోదు చేయాలి'

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

పెద్దకడబూరు మండలం మురవణి గ్రామంలో దళితులపై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేయాలని కెవిపిఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.తిమ్మన్న, చిన్నప్ప డిమాండ్ చేశారు. సోమవారం కెవిపిఎస్ ఆధ్వర్యంలో సోమప్ప సర్కిల్‌లో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మొహర్రం సందర్భంగా 'సావుసోన్' ఆడే తరుణంలో సిందాల వెంకటరాముడు చూడడానికి వెళ్లారని, అక్కడున్న బోయ వీరేష్, బోయ లసుముడు కలిసి వెంకటరాముడుపై దురుసుగా ప్రవర్తించి కులం పేరుతో దూషించి దాడి చేశారని తెలిపారు. దాడి చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. చర్మ కళాకారుల సంఘం జిల్లా కార్యదర్శి సుమాల ఆంథోని, కెవిపిఎస్ నాయకులు ఎం.ఆనంద్ రావు, రాజా రమేష్, సుమాల రాజు, గుండప్ప, సోగనూరు రాముడు, అరుణ్, పుల్లల బాబు పాల్గొన్నారు.

వెలుగు ఎపిఎం బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి- దేవనకొండ

దేవనకొండ డిఆర్‌డిఎ- వెలుగు ఎపిఎంగా ఓర్వకల్లు మండలం నుంచి బదిలీపై వచ్చిన వెంకటరామిరెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. మండల సమాఖ్య అధ్యక్షులు వెంకట లక్ష్మి, ఇక్కడ పని చేసిన ఇన్‌ఛార్జీ ఎపిఎం నరసన్న పూలమాల, శాలువా వేసి ఆహ్వానించి సన్మానించారు.

సన్మానిస్తున్న ఇన్‌ఛార్జీ ఎపిఎం నరసన్న

జింకల బారి నుంచి రైతులను కాపాడాలి : వైసిపి

ప్రజాశక్తి - ఆస్పరి

పంటలను పరిశీలిస్తున్న వైసిపి నాయకులు

ఖరీఫ్ సీజన్‌లో రైతులు పొలంలో వేసిన కంది, పత్తి, గోరుచిక్కుడు, సజ్జ పంటలను జింకల బారి నుంచి కాపాడాలని వైసిపి ఎస్సీ సెల్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ గుడిసె మహానంది, జిల్లా యూత్ విభాగ కార్యదర్శి మసాలా ప్రకాష్ డిమాండ్ చేశారు. సోమవారం ఆస్పరిలోని వీరేష్ పొలంలో జింకలు తిన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రైతులు వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పంట సాగు చేస్తే మొలక దశలోనే జింకలు పంటలను నాశనం చేస్తున్నాయని తెలిపారు. జింకల వల్ల నష్టపోయిన ప్రతి రైతుకూ హెక్టార్‌కు రూ.25 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించి, ప్రభుత్వమే విత్తనాలు ఉచితంగా పంపిణీ చేయాలని కోరారు. లేకపోతే రైతులను సమీకరించి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. నాయకులు ప్రకాష్, వెంకటేష్, శివ, రంగనాయకులు, మహానంది, హనుమంతు పాల్గొన్నారు.

వెండికి రూ.1.12 లక్షల విరాళం

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలోని శ్రీరాఘవేంద్రస్వామి మఠంలో వెండి కోసం రూ.1.12 లక్షలు విరాళం వచ్చినట్లు శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె.శ్రీనివాసరావు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం కొత్తపేటలోని వినుకొండకు చెందిన ఎం.ఆంజనేయులు సోమవారం రాఘవేంద్రస్వామి దర్శనార్థమై మంత్రాలయం వచ్చారు. ఆయన గ్రామ దేవత మంచాలమ్మను, రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని మంగళహారతులు స్వీకరించారు. అనంతరం శ్రీమఠానికి రూ.1.12 లక్షలు విరాళంగా ఇచ్చారని చెప్పారు.

ఘనంగా ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ వేడుకలు

ప్రజాశక్తి - ఆదోని

పట్టణంలో ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. సోమవారం పట్టణంలోని పోలీసు కంట్రోల్ రూమ్ సమీపంలో ఏర్పాటు చేసిన ఎంఆర్‌పిఎస్ జెండాను ఎమ్మెల్యే పార్థసారథి ఆవిష్కరించారు. అలాగే విజయనగర్ కాలనీలో ఎమ్మెల్యే జెండా ఆవిష్కరించి మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ కోసం నాలుగు దశాబ్దాలుగా మాదిగలు పోరాటం చేసి విజయం సాధించారన్నారు. ఎంఆర్‌పిఎస్ నాయకులు హనుమంతు, గిడ్డయ్య, జగన్, మణి, హనుమంతు, బాలస్వామి, తిమ్మన్న ఉన్నారు. **ఎమ్మిగనూరు** పట్టణంలో ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు జి.ఆనంద్ చైతన్య మాదిగ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఎంబి చర్చి దగ్గర ఆనంద్ చైతన్య మాదిగ, శాంతినగర్ క్రీస్తు సంఘం చర్చి దగ్గర మాదిగ ఉద్యోగుల సమాఖ్య సీనియర్ నాయకులు టీచర్ అంపయ్య జెండాను ఆవిష్కరించారు. నాయకులు, కార్యకర్తలు బాబు, సునీల్, ఆటో ఉరుకుంద, విజయనాథం, నరసన్న, శ్యామ్, చింటు, మూర్తి, ఉదయ్ కుమార్, ఆనంద్, శాంతిరాజు, అనిల్ పాల్గొన్నారు. **కౌతాళం** మండలం బదినేహాల్, ఏరిగేరి, బాపురం, లింగాలదిన్నె గ్రామాల్లో ఎంఆర్‌పిఎస్ జెండాను ఆవిష్కరించారు. ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు సల్మాన్ రాజు ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు గుడికంబాలి ఆనంద్ అధ్యక్షత వహించారు. అనంతరం మందకృష్ణ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేశారు. మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు ఆరేకంటి భాస్కర్, ఎంఆర్‌పిఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జీ బండారి హనుమంతు, జిల్లా నాయకులు రాజు, ఎంఎస్‌పి మండల అధ్యక్షులు శంకర్, బదినేహాల్ చిన్న, వీరేష్, రమేష్, ఎంఆర్‌పిఎస్ మండల ఉపాధ్యక్షులు ఏరిగేరి వీరేష్, ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ విజయ్ కుమార్, ఆనంద్, శివ, లింగాలదిన్నె నాగరాజు, సంపత్ పాల్గొన్నారు. **హాలహర్వి**లో జెండాను ఆవిష్కరించారు. ఎంఆర్‌పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల గాదిలింగప్ప, సీనియర్ నాయకులు ఉచ్చీరంగప్ప, గంగాధర్, మండల అధ్యక్షులు బిలేహాల్ మల్లప్ప, మండల ఉపాధ్యక్షులు కిషోర్, మహేష్, సుధాకర్, ప్రభయ, ఏసప్ప, రాజేష్ పాల్గొన్నారు. **ఆస్పరి,** బిల్లేకల్లు గ్రామాల్లో ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు సుభాష్ చంద్ర మాదిగ, మాజీ ఎంపిపి వెంకటేశ్వర్లు, ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి జిల్లా ప్రధాన కార్యదర్శి సంజప్ప జెండాను ఆవిష్కరించారు. మందకృష్ణ మాదిగ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఎంఆర్‌పిఎస్ మండల ఇన్‌ఛార్జీ చిన్న సంజప్ప, ఎంఎస్‌పి మండల అధ్యక్షులు రామాంజనేయులు, కృష్ణ, నరసన్న, సురేష్, ఉరుకుందు, రంగన్న, బోడెన్న పాల్గొన్నారు. **చిప్పగిరి**లోని బస్టాండ్ ఆవరణలో ఎంఆర్‌పిఎస్ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు, మంద కృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. ముందుగా ఎంఆర్‌పిఎస్ జెండాను ఆవిష్కరించి, భారీ కేక్ కట్ చేసి, బాణసంచా పేల్చారు. అంతకుముందు ఎస్సీ కాలనీ నుంచి భారీ ఎత్తున ఎంఆర్‌పిఎస్ కార్యకర్తలు ర్యాలీగా తరలివచ్చి అంబేద్కర్ సర్కిల్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు జిఎస్.నెట్టికంటయ్య మాదిగ, సీనియర్ నాయకులు డీలర్ రామయ్య మాదిగ, జిఎస్.లక్ష్మీనారాయణ మాదిగ, క్లింటన్, దేవేంద్ర, పెద్ద గోవిందు, చంద్రన్న, సుంకన్న, నాగన్న, సుధాకర్, బాలరాజు, లక్ష్మన్న, బలరాం, సోమశేఖర్, కిరణ్, రమేష్, ఏసయ్య, సాయి పాల్గొన్నారు.

ఆదోనిలో జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పార్థసారథి

ఎమ్మిగూరులో జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

కౌతాళంలో జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

మహారాజశ్రీ నంద్యాల ప్రిన్సిపల్ సివిల్ జడ్జి :
(సినియర్ డివిజన్) కోర్టులో
E.P. NO.21/2024 in O.S.46/2017
బూసిగారి సాంబశివా రెడ్డి. ...D.Hr
V/S
కాట్రెడ్డి సుబ్బరామేశ్వరరెడ్డి, వయసు. 60 సం, తండ్రి కే. చిన్న ఈశ్వరరెడ్డి, బిజినెస్ రియల్ ఎస్టేట్, ప్లాట్ నెం.201, 3rd ఫ్లోర్, ద్వారకా కాంప్లెక్స్, ఇల్లూరు నగర్, కర్నూలు టౌన్ & జిల్లా. ...J.Dr
జే.డి.ఆర్ కు ఆర్డర్ 21 రూల్ 22 CPC నోటీస్
పై నెంబర్ అర్జీ నందు డిహెచ్‌ఆర్ గారు డీక్రీ మొత్తాన్ని రాబట్టుకొనుటకు గాను జే.డి.ఆర్ అయిన ని తాలూకు షేడ్యూలు దాఖలా ఆస్తిని వేలం కోరి అమలు అర్జీ దాఖలు చేసినాడు ఇందులో గౌరవనీయులైన కోర్టు వారు ఆర్డర్ 21 రూల్ 22 నోటీస్ జారీ చెయ్యగా ఆ నోటీసు నీకు పోస్ట్ ద్వారా మరియు కోర్టు ద్వార సర్వ్ కానందున కోర్టు పేపర్ ప్రకటన ద్వారా నోటీస్ సర్వ్ చెయ్యమని ఉత్తర్వు పాలించి నందున పేపర్ ప్రకటన ద్వారా మీకు నోటీస్ ఇస్తూ సదరు అర్జీలో జే.డి.ఆర్ అయిన నీకు ఏమైనా ఆక్షేపణలున్న యెడల పై కోర్టు వారి ఎదుట 30-07-2025 వ తేదీన ఉదయం 10-30 గంటలకు హాజరై ని ఆకేపణలును తెలుపుకోనవలసినది. లేనంతట కోర్టు వారు నీ పరోక్షమందు పైఅర్జీని తీర్మానం చేయుదురని యుందుమూలముగా తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తరువులమేరకు)
వాయిదా- 30-07-2025
వంగూరు అశోక్ కుమార్ రెడ్డి,
తోకల సర్వేశ్వర రెడ్డి,
డిహెచ్‌ఆర్ పరం అడ్వకేట్స్, నంద్యాల.
సెల్ : 9908243423

బెదిరింపు రాజకీయాలు మానుకోవాలి

-కోడుమూరులో వైసిపి విస్తృత స్థాయి సమావేశం

ప్రజాశక్తి -కోడుమూరు రూరల్

కూటమి ప్రభుత్వ బెదిరింపు రాజకీయాలు మానుకోవాలని వైసిపి కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎస్‌వి.మోహన్‌రెడ్డి అన్నారు. స్థానిక స్నేహ వినాయక కళ్యాణ మండపంలో సోమవారం వైసిపి విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఎన్నికల తర్వాత విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం ఇదే తొలిసారి. కోడుమూరు నియోజకవర్గం వైసిపి ఇంచార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ మాట్లాడుతూ దేశంలో ఏ పార్టీ అధికారంలో ఉన్న ఆ పార్టీతో చంద్రబాబు జతకట్టి మోసం చేయడం ఆయన నైజం అన్నారు. చంద్రబాబు నాయుడు చెప్పిన ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చ లేదన్నారు. క్యూఆర్ కోడ్‌తో ప్రజల ముందుకు వెళ్లి కూటమి ప్రభుత్వం చేసిన మోసాలను బయటపెట్టాలని అన్నారు. కూడా చైర్మన్ హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలకు అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. టిడిపి నాయకులు మిమ్మల్ని ఇబ్బంది పెడితే మన ప్రభుత్వం వచ్చిన తర్వాత వెంటనే వారిని అంతకన్నా ఇబ్బంది పెడదామని ఆయన అన్నారు. మీరు దారి చూపిస్తే ఆ దారి ప్రకారమే మేము నడవాల్సి వస్తుందని ఆయన అన్నారు. సార్వత్రిక ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త ఇంటింటికి వెళ్లే కార్యక్రమం

-కోడుమూరులో వైసిపి విస్తృత స్థాయి సమావేశం మాట్లాడుతున్న ఎస్‌వి.మోహన్‌రెడ్డి

చేపట్టాలన్నారు. వైసిపి జిల్లా అధ్యక్షులు ఎస్‌పి మోహన్ రెడ్డి మాట్లాడుతూ రెడ్ బుక్కు రాజ్యాంగం, బెదిరింపు రాజకీయాలు మానుకోవాలన్నారు. ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసే విధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మనిగాంధీ, రఘునాథ రెడ్డి, లాయర్ ప్రభాకర్, వైసిపి మండల కన్వీనర్, ఎంపిపి, కోడుమూరు నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, సర్పంచులు, సోషల్ మీడియా అధ్యక్షులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్ మా ఇంటికొద్దు

-మాకు కరెంటు చార్జీల భారం వేయకండి- సిపిఎం నాయకులు సుధాకరప్ప

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

సిపిఎం రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా 32వ వార్డు ముజఫర్‌నగర్‌లో స్మార్ట్ మీటర్లు పెట్టకండి కరెంటు చార్జీల భారం వేయకండి అంటూ కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు కె.సుధాకరప్ప సుందరయ్య నగర్ కార్యదర్శి ఈ రామాంజనేయులు మాట్లాడుతూ ఇప్పటికే నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలు అల్లాడిపోతుంటే స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజల పైన భారాలు వేయడానికి ప్రభుత్వం సిద్ధం కావడం పట్ల వారు తీవ్ర అభ్యంతరం తెలిపారు. గతంలో జగన్మోహన్ రెడ్డి ఆదానితో కుదుర్చుకున్న సెకీ ఒప్పందాన్ని ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేయకుండా ఆ ఒప్పందాన్ని అమలు చేయడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. ఇప్పటికే స్మార్ట్ మీటర్లు వ్యాపార సముదాయాలకు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలకు పెట్టడం వల్ల అధికంగా వెయ్యి రూపాయలు వచ్చే బిల్లు రూ 3 వేల దాకా కరెంటు చార్జీలు వస్తున్నాయని తెలిపారు. ప్రస్తుతం గృహాలకు కూడా స్మార్ట్ మీటర్లు పెట్టడానికి వస్తున్నారని, దీనిని ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని స్మార్ట్ మీటర్ పెడితే కరెంటు చార్జీల భారం పడుతుందని అంతేకాకుండా మూడు రకాల చార్జీలు పగలు మధ్యాహ్నం రాత్రి పేరుతో కరెంటు చార్జీలు పెరుగుతాయని తెలిపారు. సెల్ ఫోన్ రీఛార్జ్ చేసుకునే

కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

మాదిరిగా ఈ స్మార్ట్ మీటర్లో కూడా చిప్పు సిస్టం వస్తుందని దానివల్ల మనకు డబ్బులు ఉంటేనే ఇంట్లో కరెంటు ఉంటుందని, లేదంటే చీకట్లో గడపాల్సి వస్తుందని ఇలాంటి మీటరు మనకు అవసరం లేదని వారు ప్రజలకు తెలిపారు. మీ వ్యతిరేకతను మన కరపత్రంలో వేసిన క్యూఆర్ కోడ్ ద్వారా సిఎంకు మెయిల్ ద్వారా పంపాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కె సురేష్, ముక్తియార్, వి.విజయకుమార్, జె.శ్రీనివాసులు, టి.రామనాగిరెడ్డి తదితరులు హాజరయ్యారు.

హామీలు నెరవేర్చిన ఘనత టిడిపిది

ప్రజాశక్తి కర్నూలు క్రైమ్

ఎన్నికల ముందులు ఇచ్చిన హామీలను ఘనత టిడిపిదేనని ఎంపీ బస్తిపాటి నాగరాజు, కేడిసిసిబి చైర్మన్ డి విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. సోమవారం కర్నూలు మండలం, గొందిపర్లలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారు 48,49,50బూత్ లలో డోర్ టు డోర్ తిరిగి సంవత్సరం కాలంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించి లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్ను రూ.4,000కు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కిందని తెలిపారు. సూపర్ సిక్స్ హామీలో భాగంగా తల్లికి వందనం పథకం ద్వార ఇంట్లో ఎంతమంది పిల్లలు బడికి పోతే అంతమందికి తల్లికి వందనం వచ్చిందని, గ్యాస్ సిలిండర్ పై సబ్సిడీ త్వరలో అన్నదాత సుఖీభవ పథకం కూడా లబ్ధిదారుల అకౌంట్ లలో జమ చేస్తారని ఆయన తెలిపారు. ప్రజలు డ్రైనేజి, తాగునీటి సమస్య ఆయన దష్టికి తీసుకువచ్చారు. అక్కడి నుండి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య

తీర్చడానికి కషి చేస్తానని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్, బూత్, యూనిట్, క్లస్టర్ కన్వీనర్ లు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్థిరమైన భవిష్యత్తుకు రోబోటిక్స్ 5.0

ప్రజాశక్తి కర్నూలు కలెక్టరేట్

కర్నూలు జి. పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాలలో ఎఐసిటిఇ ఆధ్వర్యంలో మానవ రోబో సహకారం – స్థిరీకరించిన వ్యక్తిత్వ వికాసం ఇండస్ట్రీ 5.0 అను అంశంలో అధ్యాపకులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. ఈరోజు కార్యక్రమానికి ట్రిబుల్ ఐటీ డిఎం ప్రొఫెసర్ డాక్టర్ జె.కృష్ణయ్య , డాక్టర్ జె.సుదర్శన్, చైర్మన్, రోబోటిక్స్ అండ్ ఆటోమేషన్ సొసైటీ హైదరాబాద్ సెక్షన్ చాప్టర్ వారు కీనోట్ స్పీకర్స్‌గా వ్యవహరించారు. వారి ప్రసంగంలో, రోబోట్‌లు మన దైనందిన జీవితంలో అనేక విధాలుగా సహాయపడతాయి. పునరావృతమయ్యే పనులను నిర్వహించడం, రవాణాను సులభతరం చేయడం, ఆరోగ్యాన్ని మెరుగుపరచడం , తమను తాము మెరుగుపరచుకోవడంపై దృష్టి పెట్టడానికి వీలు కల్పించడం వంటివి చేస్తాయి. కనుక రోబో టెక్నాలజీ పైన అవగాహన , పరిశోధన కార్యక్రమాలు ఎన్నో చేపట్టగలిగితే మనం రోబో టెక్నాలజీని అందుబాటులోకి తెచ్చుకోగలమని తెలిపారు. కళాశాల డీన్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ ఎం.గిరిధర్ కుమార్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే లోపు అధ్యాపకులు పారిశ్రామిక రంగంలో జరుగుతున్న అభివృద్ధిని ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొంటే తెలుసుకుంటారని వాటిని తమ పాఠ్యాంశంలో జోడించి చెప్పగలరని

పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాలలో నైపుణ్యాభివృద్ధి శిక్షణలో పాల్గొన్న ఇంజనీర్లు

ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం కన్వీనర్ డాక్టర్ బి మధుసూదన్ రెడ్డి, తన ఉపన్యాసంలో 50 మంది అధ్యాపకులు ఈ కార్యక్రమంలో రిజిస్టర్ అయ్యారని ఈ కార్యక్రమం విజయవంతం కాగలదనే ఆశభావం వ్యక్తం చేశారు. వివిధ శాఖల నుండి అధ్యాపకులు పాల్గొన్నారు.

అంగన్వాడి టీచర్లు అగచాట్లు

కనీస వసతులు కల్పించని సిడిపిఓ

ప్రజాశక్తి-పత్తికొండ

అంగన్వాడి టీచర్లు అగచాట్లు చెప్పుకోలేనివని టీచర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డివిజన్ కేంద్రమైన పత్తికొండలోని ఐసిడిసి కార్యాలయంలోని పరిధిలోని పత్తికొండ, తుగ్గలి, మద్దికేర మండల పరిధిలో సుమారుగా 200 మంది టీచర్లు ఉన్నారు. నెలకు ఒకసారి ప్రాజెక్ట్ మీటింగు, సెక్టార్ మీటింగు ఏర్పాటు చేస్తారు. కనీస వసతులు కూడా కల్పించడం లేదంటూ సిడిపిఒ పై టీచర్లు మండిపడుతున్నారు. ఎవరి లేని వారికి దేవుడే దిక్కు అన్నట్లు మీటింగులు ఆంజనేయస్వామి దేవాలయంలో ఐసిడిసి అధికారులు నిర్వహిస్తున్నారని అన్నారు. కూర్చోవడానికి కుర్చీలు ,తాగడానికి తాగునీరు,

మూత్ర మల విసర్జన చేసుకోవడానికి నానా అవస్థలు, ఇబ్బందులు పడుతున్నామని టీచర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి కనీస వసతులు కల్పించని సిడిపిఓపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

అభివృద్ధి సంక్షేమంపై దృష్టి

-ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

ం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనలో తొలి ఏడాది విజయవంతంగా పూర్తి చేసిన నేపథ్యంలో కల్లూరు అర్బన్ 28 వ వార్డ్ పందిపాడు గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా ఇంటింటికీ తిరిగి గతేడాది కాలంలో కూటమి ప్రభుత్వం అందించిన అభివృద్ధి , సంక్షేమంతో కూడిన సుపరిపాలన గురించి పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ప్రజలకు వివరించారు. ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళు అని వివరించారు.

రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డి రామాంజనేయులు, గ్రామ నాయకులు శేఖర్ చౌదరి, బి శివ శంకర్, అయ్యప్ప రెడ్డి, దేవేందర్ రెడ్డి, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కె.పార్వతమ్మ, మార్కెట్ యార్డ్

మాజీ చైర్మన్, కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి, ప్రభాకర్ యాదవ్, సల్కాపురం దేవేందర్ రెడ్డి, పర్ల డి. శేఖర్, నాయికల్ మాదేశ్, లక్ష్మీపురం రాధాకృష్ణ రెడ్డి, అర్బన్ వార్డ్ ముఖ్య నాయకులు,కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆహార సురక్షిత పర్యవేక్షణపై శిక్షణ

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ఆహార తయారీ సురక్షిత పర్యవేక్షణ అంశంపై ఫుడ్ సేఫ్టీ అధికారులు సోమవారం కర్నూలు నగరంలోని సూరజ్‌గ్రాండ్ హోటల్‌లో శిక్షణ కార్యక్రమాన్ని పలువురు ప్రైవేట్ హోటల్ యజమానులకు వంట మనుషులకు శిక్షణను నిర్వహించామని కర్నూలు ఫుడ్ ఇన్‌స్పెక్టర్ రాజగోపాల్ అన్నారు. ఈ కార్యక్రమాన్ని కెవిజివిఎం సంస్థ వారిచే శిక్షణను ఇప్పించామన్నారు. ఈ శిక్షణలో ప్రధానంగా కోవిడ్ వంటి భయానక పరిస్థితుల్లో ఆహార తయారీ సరఫరా విషయంలో ఎలాంటి సుచి, శుభ్రత పాటించాలో వివరించారన్నారు. ముఖ్యంగా ఎల్లప్పుడు చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిశుభ్రమైన వంట పాత్రలని ఆహార తయారీకి వినియోగించాలన్నారు. ఆహారాన్ని చెడిపోకుండా ఉండేందుకు సమయాన్ని 60 సెంటిగ్రేట్ డిగ్రీలకు పైన ఉష్ణంలో ఆహార పదార్థాలను తయారు చేయాలన్నారు. తద్వారా ఆహార పదార్థాలు చెడిపోకుండా ఉంటాయన్నారు. వాటిని మాత్రమే వినియోగదారులకు సరఫరా

శిక్షణకు హాజరయిన వారునుద్దేశించి మాట్లాడుతున్న ఫుడ్ ఇన్‌స్పెక్టర్

చేయాలన్నారు.

ఆహారంలో చోటుచేసుకునే కల్తీని గుర్తించాలని, నిషేధించిన ఫుడ్ కలర్లని, వాడకూడదని వ్యాపారస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కె వి జి వి ఎం సౌత్ ఇండియా ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్ ఇంచార్జ్ లు టి. సింధు, మోహన్ బాబు, మాట్లాడుతూ కర్నూలు జిల్లాలోని ఆహార సంబంధ వ్యాపార యజమానులు అందరూ ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్ అండ్ సర్టిఫికేషన్ శిక్షణకు సంబంధించిన ధ్రువీకరణ పత్రం కలిగి ఉండాలన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో కర్నూలు జిల్లా టీం హెడ్ లు ఎస్. జాన్ పాల్, షారోన్ పాల్, టీం ఎగ్జిక్యూటివ్స్ భగత్, అరుణ్ కుమార్, మహమ్మద్ రఫీ, మధు ఫీల్డ్ వివిధ రకాల ఆహార పదార్థాల తయారీ వ్యాపారులు , హోటల్స్ రెస్టారెంట్స్, బిర్యానీ పాయింట్స్, కర్రీ పాంట్స్ టీ షాప్ మొదలగు ఫుడ్ వ్యాపారులు పాల్గొన్నారు.

పదవి లేకున్నా సేవా దక్పథం

సొంత డబ్బులతో బీటి రోడ్లకు మరమ్మతులు

ప్రజాశక్తి-మద్దికేర

పదవి లేకున్నా సేవా దృక్పథం సొంత డబ్బులతో రోడ్ల మరమ్మతులకు మట్టి వేయించి మండల పరిధిలోని హంప గ్రామ యువకుడు ఉసేని ఆదర్శంగా నిలుస్తున్నాడు. హంప గ్రామ రహదారికి హుస్సేన్ సొంత ఖర్చులతో బీటీ రోడ్డుకు మరమ్మతులు చేయించాడు. మొహర్రం పండుగ సందర్భంగా ప్రజలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో రోడ్డు మరమ్మతులకు ఆయన ముందుకు వచ్చారు. మద్దికేర నుంచి పెరవలి వెళ్లే ప్రధాన రహదారి నుంచి హంప గ్రామంలోకి వెళ్ళె రెండు కిలోమీటర్ల బీటీ రోడ్ గుంతల మయంగా మారింది. గతంలో వేసిన బీటి రోడ్డుకు 10 సంవత్సరాలుగా నిధులు మంజూరు కాలేకపోవడంతో ఆ గ్రామానికి చెందిన బీటి రోడ్డు పూర్తిగా వర్షాలకు గుంతల మయంగా మారింది. స్థానిక ప్రజా ప్రతినిధులు, ఎవరు పట్టించుకోకపోయినప్పటికీ, సేవా దృక్పథంతో సొంత ఖర్చులతో గుంతల మయంగా మారిన బీటి రోడ్డుపై మట్టిని పోయించారు. వాహనదారులకు ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా, తగు జాగ్రత్తలు తీసుకున్నారు. గుంతలమయమైన బీటీ రోడ్డుకు మరమ్మత్తులు వేసినందుకు గ్రామస్తులు అభినందించారు. ప్రజల సంక్షేమం కోసం తన గ్రామ అభివృద్ధి కోసం, ఎల్ల వేళల ముందుండి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. గ్రామానికి చేస్తున్న సేవను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-కోడుమూరు రూరల్

కోడుమూరు మండల కేంద్రంలోని వెంకటగిరి, పాలకుర్తి, గోరంట్ల కల్లపరి, ముడుమలగుర్తి, పులకుర్తి, కోడుమూరు టౌన్‌లో సోమవారం 31వ ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆ సంఘం రాష్ట్ర సీనియర్ నాయకులు పులికొండ గోపి మాదిగ జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ 57వ జన్మదిన పురస్కరించుకొని ఎంఆర్‌పిఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర నాయకులు ఆంధ్రయ్య మాట్లాడుతూ ఎబిసిడి వర్గీకరణ ఉద్యమం చేపడుతూనే వృద్ధులకు, వికలాంగులకు పించన్లు పెంచడం ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ చేసిన కృషి వెలగట్టలేనిదన్నారు. కోడుమూరు మండల ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు నగేష్ మాట్లాడుతూ గత 29 సంవత్సరాలుగా సుదీర్ఘకాలం నిలబడిన రాజకీయేతర ఏకైక సామాజిక ఉద్యమం ఎమ్మార్పీఎస్ ఉద్యమం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కప్పట్రాళ్ల లక్ష్మణ, రాజు, దేవరాజు, రంగన్న, బతుకన్న, బొజ్జన్న,ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

దళితులకు అండగా ఎంఆర్‌పిఎస్

వెల్దుర్తిలో ఎంఆర్‌పిఎస్ జెండావిష్కరణ

వెల్దుర్తి : దళితులకు అండగా పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నేతత్వంలో గత 31 సంవత్సరాలుగా అనగారిన వర్గాలకు అండగా ఎంఆర్‌పిఎస్ నిలబడిందని ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు పేరు పోగు భాస్కర్ అన్నారు. సోమవారం జిల్లా నాయకులు గిడ్డయ్య ,బజారు ఐజయ్య, సుధాకర్ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ఎస్‌సి వర్గీకరణ

కోడుమూరులో జెండా ఉగ

లక్ష్యంగా ఆవిర్భవించిన మాదిగ దండోరా ఎంతోమంది వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళల పెన్షన్ల పెంపుకోసం కీలక పాత్ర పోషించిందన్నారు. తెలుగు రాష్ట్రాలలో మాదిగలకు రాజకీయ గుర్తింపు ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావంతోనే ప్రారంభమైందన్నారు. మందకృష్ణ మాదిగకు మాదిగ జాతి రుణపడి ఉంటుందని అన్నారు. ఎంఆర్‌పిఎస్ నాయకులు సూర్యచంద్ర, జగ్గుల బజారు, మాసపోగుబాలరాజు, రాంబాబు, సతీష్, కిరణ్, నరేష్ ఉన్నారు.

ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

విద్యార్థుల ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు అఖండ జిల్లా ఉపాధ్యక్షులు రమణ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట పి డిఎస్‌యు ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ధర్నా చేశారు. అఖండ ,రమణ మాట్లాడుతూ పీజీ విద్యార్థులకు ఉరితాడుగా మారిన జీవో నెంబర్ 77ను రద్దు చేయాలన్నారు. ప్రతి విద్యార్థికి ఫీజు రియంబర్స్‌మెంట్‌ను వర్తింపజేయాలన్నారు. ప్రభుత్వ హాస్టళ్లలో మౌలిక సదుపాయాపాలు కల్పించి హాస్టల్ విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున, జిల్లా నాయకులు నరేష్, అస్లాంబాష, కిరణ్, వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నేత కుటుంబాన్ని ఎమ్మెల్యే గౌరు చరిత

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఓర్వకల్లు మండలం మీదివేముల గ్రామం మాజీ సర్పంచి టిడిపి సీనియర్ నాయకులు కంచుపాటి గోకారి సోమవారం మృతి చెందారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితరెడ్డి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. గోకారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆయన కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని పేర్కొన్నారు.

ఎయిర్‌పోర్ట్ ఇస్పెక్టర్‌గా పి.హశ్వంత్ కుమార్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఓర్వకల్ ఎయిర్‌పోర్టు ఇన్‌స్పెక్టర్‌గా పి.హశ్వంత్ కుమార్ సోమవారం ఉద్యోగ బాధ్యతలను స్వీకరించారు. ప్రస్తుతం ఇక్కడే ఇన్‌స్పెక్టర్‌గా పని చేస్తున్న సన్యాసయ్య విజయవాడకు బదిలీ మీద వెళ్లారు. కర్నూలు ఎయిర్‌పోర్టులోనే ఎస్ఐగా పనిచేస్తున్న హశ్వంత్ కుమార్ పదోన్నతి మీద ఇన్స్పెక్టర్ గా ఇక్కడే నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఎయిర్పోర్ట్ డైరెక్టర్ విద్యాసాగర్‌ను మర్యాదపూర్వకంగా ఆయన కలిశారు. బదిలీ మీద వెళ్తున్న ఇన్‌స్పెక్టర్ సన్యాసయ్యను ఘనంగా సత్కరించారు.

ఐరన్ ఓర్‌లీజు రద్దు చేయాలి

-ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో బాధిత రైతులు ధర్నా

-కలెక్టర్‌కు వినతి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

వెల్దుర్తి మండలం పుల్లగుమ్మి గ్రామరైతులకు నష్టం కలిగించే ఐరన్ ఓర్ లీజును రద్దు చేయాలని ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. రామకృష్ణ డిమాండ్ చేశారు. సుమారు 83 మంది తరాల నుండి సాగు చేసుకుంటూ జీవనం చేస్తున్న భూములను సీతారామయ్యే అనే ఐరన్ ఓర్ యజమాని నుండి రైతుల భూములను కాపాడాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట బాధ్యత రైతులతో ధర్నా నిర్వహించారు. ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ మాట్లాడుతూ యాపర్లపాడు గ్రామంలో తరతరాల నుండి పేదలుగా ఉన్న పుల్లగుమ్మి గ్రామస్తులు ఒకఎకరా ,అర్ధ ఎకరా రెండు ఎకరాలు భూమిని సాగు చేసుకుని పంటలు పండించుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. ప్రభుత్వం గుర్తించి అనేక సంవత్సరాల క్రితం పేద రైతులుగా ఉన్న వారికి పట్టాలు ప్రదానం చేసిందన్నారు. ఆ భూములలో బోరుబావులు బావులు తవ్వుకొని ఉన్న దాంట్లో పంటలు పండించుకుంటూ వారి పిల్లలను చదివించుకుంటూ జీవనం సాగిస్తున్నారు. పచ్చని పొలాలలో మైనింగ్ ఇచ్చేటప్పుడు అధికారులు కనీసం అక్కడున్న పరిస్థితులను పరిశీలించకుండా ఎవరు ప్రభావితం అయితారనేది గమనించకుండా ప్రలోభాలకు గురై మైనింగ్ లీజు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు . సీతారామయ్య ఐరన్ ఓర్ గని లీజుకు తీసుకొని పనులు ప్రారంభించాడని, గనుల దగ్గరికి పోవడానికి పెద్ద పెద్ద టిప్పర్లు రైతుల భూములలో పోవడం వలన పంటలన్నీ దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. కొనసాగితే రైతులకు వేరే పనులు లేక భూములు పండక చావే శరణ్యం అవుతుందన్నారు. కలెక్టర్ కఠినమైన చర్యలు తీసుకొని సీతారామయ్యకు కేటాయించిన ఐరన్ ఓరు గనుల లీజును రద్దుచేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు. ధర్నా అనంతరం రైతులతో కలిసి కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఆయన క్షుణ్ణంగా చదువుకొని వెంటనే స్పందిస్తూ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మైండ్స్ అండ్ జువాలజీని పిలిచి వెంటనే దీని మీద సర్వే నిర్వహించి రిపోర్టు ఇవ్వాలని రైతులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సదరు డిప్యూటీ డైరెక్టర్ మైండ్స్ అండ్ జువాలజీ ఒక వారం లోపల గ్రామానికి వచ్చి రైతుల పొలాలు చూసి రైతులకు న్యాయం జరిగేటట్లు చేస్తానని హామీ ఇచ్చారన్నారు. రైతులకు న్యాయం చేయకపోతే పుల్లగుమ్మి రైతులతో పాటు ఇతర రైతులను, ప్రజా సంఘాల వారిని కూడా గట్టి న్యాయం జరిగే వరకు పోరాడుతామన్నారు. పుల్లగుమ్మి గ్రామానికి చెందిన మద్దిలేటి, రంగస్వామి, టి.శ్రీనివాసులు, పెద్ద లక్ష్మన్న, రాముడు, ఎల్లయ్య, బోయ లక్ష్మన్న, బోయ ఎర్రన్న, గుంటి మద్దిలేటి, ఆవుల నాగమద్దయ్య, పలువురు రైతులు పాల్గొన్నారు.

పలుకుదొడ్డిలో ఉపాధి గ్రామ సభ

ప్రజాశక్తి సి బెళగల్

పలుకుదొడ్డి గ్రామంలో సోమవారం ఉపాధి సామాజిక తనిఖీలో భాగంగా డిఆర్‌పి, ఎస్‌ఆర్‌పిలు గ్రామ సభ నిర్వహించారు. ఉపాధి పనులకు రూ.25 లక్షలు పైగా, సీసీ రోడ్లకు రూ.15 లక్షలకు పైగా ప్రభుత్వం నిధులు వెచ్చించిందని అన్నారు. ఉపాధిలో ఎకరానికి మల్లెపూల మొక్కలు ఇవ్వగా భూమి పోషకాల లోపంతో ఒక్క మొక్క కూడా ఎదగలేదని అన్నారు. కొబ్బరి మొక్కలు 245 ఇవ్వగా ఓ రైతుకు 60 మాత్రమే ఉన్నాయని, మునగ 150 ఇవ్వగా 50 మాత్రమే ఉన్నాయని మిగిలినవి మళ్ళీ నాటిస్తామని అన్నారు. అలాగే రికవరి చేయిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

రైతులకు యూరియా కొరత రానివ్వం

ప్రజాశక్తి-సి బెళగల్

మండలంలోని రైతులకు యూరియా కొరత ఏ మాత్రం రానివ్వబోమని ఎఓ మల్లేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం రైతు సేవా కేంద్రాలలో ఉన్న స్టాకు వివరాలను అడిగి తెలుసుకొని మీడియాలో వెల్లడి చేశారు. మండలంలో అవసరమైన యూరియా సుమారు 500 వందల టన్నులు పైనేనని ఇప్పటికే 258 టన్నుల యూరియా అందుకున్నారని అన్నారు. ప్రస్తుతం మూడో విడతగా రావాల్సి ఉందని తెలిపారు. ప్రతి రైతు సేవా కేంద్రంలో సుమారు 150 టన్నుల వరకు ఉందని కొరత రానివ్వబోమని ఎఓ తెలిపారు.